www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 30 | శనివారం | 31 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## టైటిల్ నిర్ధారించే అధికారం తహసీల్దార్‌కు లేదు




2

# సీబీఐకి చిక్కిన ఈడీ అధికారి

- కేసు ముగించేందుకు రూ.5 కోట్ల లంచం డిమాండ్.
- అక్రమాలను అడ్డుకోవాల్సిన డిపార్ట్‌మెంట్లలో పనిచేస్తున్న అధికారులే అక్రమదారిలో పడి వ్యవస్థలను నాశనం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఒడిశాలో తాజాగా ఒక ఈడీ అధికారి.. ఓ వ్యక్తి వద్ద లంచం తీసుకుంటూ.. సీబీఐ అధికారులకు పట్టుబడ్డాడు.




తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి : అవినీతిని అరికట్టాల్సిన ఈడీ అధికారే లంచం తీసుకుంటూ సీబీఐ అధికారులకు చిక్కాడు. ఓ కేసులో చర్యలు తీసుకోకుండా ఉండేందుకు ఒక బిజినెస్‌మెన్ నుంచి ఈడీ అధికారి ఏకంగా రూ.5 కోట్ల లంచం డిమాండ్ చేశాడు. ఇందులో భాగంగానే అందులో తొలి విడతగా రూ.20 లక్షలు ఇస్తుండగా.. సీబీఐ అధికారులు ఎంట్రీ ఇచ్చి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఒక కేసు విషయంలో ఆస్తుల జప్తు, అరెస్ట్ నుంచి విముక్తి, కేసు నుంచి బయట పడేసేందుకు లంచం అడిగాడు. చివరికి సీబీఐ అధికారులు రంగంలోకి దిగి అరెస్ట్ చేశారు. దేశంలో అవినీతి, అక్రమాలను అడ్డుకునేందుకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కొన్ని సంస్థలు నిత్యం పనిచేస్తూ ఉంటాయి. ఏదైనా సంస్థలు అక్రమాలు చేయడం గానీ, అధికారులు లంచం తీసుకోవడం గానీ.. ఆర్థిక పరమైన నేరాలు గానీ చేసినపుడు వాటిని జరగకుండా అడ్డుకోవడం, ఒకవేళ జరిగితే వాటిలో నిందితులను గుర్తించి వారిని జైలుకు పంపించడం చేస్తుంటాయి. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్-సీబీఐ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్-ఈడీ.. ఇలాంటి కేసులను డీల్ చేస్తూ ఉంటాయి అయితే ఇలా అక్రమాలను అడ్డుకోవాల్సిన డిపార్ట్‌మెంట్లలో పనిచేస్తున్న అధికారులే అక్రమదారిలో పడి వ్యవస్థలను నాశనం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఒడిశాలో తాజాగా ఒక ఈడీ అధికారి.. ఓ వ్యక్తి వద్ద లంచం తీసుకుంటూ.. సీబీఐ అధికారులకు పట్టుబడ్డాడు. ఈడీ డిప్యూటీ డైరెక్టర్ చింతన్ రఘువంశీ.. ఓ కేసు విషయంలో భువనేశ్వర్‌కు చెందిన బిజినెస్‌మెన్ వద్ద రూ.20 లక్షలు లంచం తీసుకుంటుండగా సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. సీబీఐ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. 2లో..

## ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్ వికసిస్తోంది



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్ వికసిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దుర్నీతిని ఎండగట్టేందుకు ఎంపీల బృందం ఇండోనేషియాలో పర్యటిస్తోంది. ఈ బృందంతో పాటు సల్మాన్ ఖుర్షీద్ కూడా ఆ దేశంలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా 2లో..



## ఎట్టకేలకు న్యాయం జరిగింది

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన అంకితా భండారి కేసులో ముగ్గురు నిందితులకు ఉత్తరాఖండ్ స్థానిక కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 2022లో ఉత్తరాఖండ్ లో సంచలనం రేపిన హెూటల్ రిసెప్షనిస్ట్ హత్య కేసులో సంచలన తీర్పు 2లో..

## బీఆర్ఎస్ హయాంలో అస్తవ్యస్త పాలన




తొలిఅడుగు, హైదరాబాద్ : బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. రాజకీయ, ఆర్థిక సమస్యలున్నప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అందరం కలిసి సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ధాన్యం కొనుగోళ్లు, వ్యవసాయం, భూభారతి, ఇరిగేషన్, ఇందిరమ్మ ఇళ్లపై నిర్వహించిన నల్లగొండ ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో అగ్రగామిగా నిలిచిందన్నారు. రైతుభరోసాకు రూ.13వేలకోట్లు, రైతుల రుణమాఫీకి 2లో..

## 55 సూపరింటెండెంట్లకు నోటీసులు



తొలిఅడుగు, హైదరాబాద్ : ఆస్పత్రుల్లో రోగులకు భోజనం అందించే విషయంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతోందన్న విజిలెన్స్ నివేదిక మేరకు రాష్ట్రవ్యాప్తంగా 55 ప్రభుత్వ ఆస్పత్రుల్లోని సూపరింటెండెంట్లకు వైద్య ఆరోగ్యశాఖ షోకాజ్ నోటీసులు జారీచేసింది. కాంట్రాక్టర్లపైనా చర్యలకు ఉపక్రమించింది. ప్రభుత్వాస్పత్రుల్లోని రోగు లకు నాణ్యతలేని భోజనం పెడుతున్నారని, డైట్ మెనూ పాటించడం లేదని ప్రభుత్వానికి 2లో..

## దేశ వ్యాప్తంగా విజృంభిస్తోన్న కరోనా




తొలిఅడుగు, న్యూఢిల్లీ : కరోనా ప్రపంచాన్ని మరోసారి అతలాకుతలం చేస్తోంది. అమెరికా, సింగపూర్, హాంకాంగ్, థాయిలాండ్ దేశాలలో ఇప్పటికే పలు ఆసుపత్రులు 2లో..



## వాస్తవాల ప్రాతిపదికన పథకాలు తీసుకొస్తాం

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, నేర్చుకునే సామర్థ్యం, పని, కుటుంబ పరిస్థితులపై సెస్ సర్వే చేయడం అభినం దనీయమని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఈరోజు (శనివారం) బేగంపేటలోని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ 2లో..



## కేసీఆర్ ఆ ఆధారాలు బయటపెట్టు

తొలిఅడుగు, న్యూఢిల్లీ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ఇవాళ(శుక్రవారం) ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. బీఆర్ఎస్ 2లో..

## అటవీ చట్టాలు సంస్కరించండి



తొలిఅడుగు, హైదరాబాద్ : అడవుల్లో నివసించే గిరిజనుల అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలను అడ్డుకోకుండా అటవీ శాఖ చట్టాలను సంస్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క విజ్ఞప్తి చేశారు. ఎస్డీఎఫ్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పీఎం జన్మన్, ధర్తి అబజన జాతీయ గ్రామ ఉత్కర్స్ అభియాన్ అనే కేంద్ర పథకాల అమలుపై శు క్రవారం హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్ హెూటల్‌లో జరిగిన ఆగ్నేయ రాష్ట్రాల సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఛత్తీసగఢ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల గిరిజన సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు. అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అటవీ పర్యావరణ మంత్రిత్వశాఖ నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేలకుపైగా పక్కా గృహాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల రాష్ట్ర 2లో..

# ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్ వికసిస్తోంది

మొదటిపేజీ తరువాయి గురువారం అక్కడ ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో ఖుర్షీద్ మాట్లాడారు. 'ఆర్టికల్ 370 తో కశ్మీర్ ఓ ప్రత్యేకమైన ప్రాంతమనే భావన ఉండేది. భారత్ లో అంతర్భాగంగా ఉన్నట్లు అనిపించేది కాదు. తాము విడిగా ఉన్నామనే అభిప్రాయం అక్కడ చాలామందిలో ఉండేది. అయితే, 2019లో కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేశాక ఈ భావన తొలగిపోయింది. ఈ నిర్ణయం జమ్మూకశ్మీర్ లో అభివృద్ధికి బాటలు వేస్తోంది. కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేశాక అక్కడ ఇటీవల జరిగిన ఎన్నికల్లో 65 శాతం ఓట్లు పోలవడమే దీనికి నిదర్శనం' అని ఖుర్షీద్ అన్నారు. అయితే, గతంలో ఆర్టికల్ 370పై సల్మాన్ ఖుర్షీద్ భిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం. 2019లో కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన తర్వాత ఖుర్షీద్ స్పందిస్తూ.. ఆర్టికల్ 370 అనేది జమ్మూకశ్మీర్ ను భారత్ తో కలిపి ఉంచేందుకు మార్గం చూపిందని అప్పట్లో వ్యాఖ్యానించారు. కాగా, బీజేపీపై కాంగ్రెస్ సీనియర్ నేతలు వరుసగా ప్రశంసలు కురిపిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ఇప్పటికే బీజేపీకి అనుకూలంగా మాట్లాడుతుండగా, ఇప్పుడు సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్ కూడా పరోక్షంగా బీజేపీని మెచ్చుకోవడం కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరంగా మారింది.

# ఎట్టకేలకు న్యాయం జరిగింది

మొదటిపేజీ తరువాయి వెల్లడించింది ఉత్తరాఖండ్ కోర్టు. ఈ కేసులో బీజేపీ మాజీ నేత కొడుకు పుల్కిత్ ఆర్యతో పాటు మరో ఇద్దరు సౌరభ్ భాస్కర్, అంకిత్ గుప్తాలను దోషులుగా నిర్ధారించింది కోర్టు.

పౌరి జిల్లాలోని యమకేశ్వర్ ప్రాంతంలో రిసార్ట్‌లో పనిచేస్తున్న అంకితను లైంగిక వాంఛ తీర్చలేదని ఆమె పని చేసే రిసార్ట్ ఓనరే ఆమెను దారుణంగా హత్య చేశాడు. ఈ కేసులో ముగ్గురు నిందితులకు ఉత్తరాఖండ్ స్థానిక కోర్టు జీవిత ఖైదు విధించింది. అంకిత భండారి సెప్టెంబర్ 18, 2022న కనిపించకుండా పోయినట్లు కేసు నమోదయ్యింది. ఆ రాత్రి 8 గంటల ప్రాంతంలో ఆమె పుల్కిత్ ఆర్య, రిసార్ట్ మేనేజర్ సౌరభ్ భాస్కర్, మరొక ఉద్యోగి అంకిత్ అలియాస్ పుల్కిత్ గుప్తాతో కలిసి రిషికేశ్‌కు వెళ్లినట్లు తెలుస్తోంది. రిషికేష్ నుండి తిరిగి వచ్చే సమయంలో నలుగురు చిలా రోడ్డులో ఉన్న ఒక కాలువ దగ్గర ఆగినట్లు తెలుస్తోంది. అక్కడ నిందితులు ముగ్గురు మద్యం సేవించి, అంకితను లైంగికంగా వేధించగా అంకిత తిరస్కరించడంతో ఆగ్రహించిన ముగ్గురు నిందితులు ఆమెను కాలువలోకి తోసేసి చంపేశారు. ఈ సంఘటన అప్పట్లో జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. ముందస్తు దర్యాప్తులో వైఫల్యం, రాజకీయ ఒత్తిడి కారణంగా కేసు పక్కదోవ పట్టిస్తున్నారంటూ అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో 97 సాక్షులుగా పేర్కొంటూ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది సిట్ బృందం.. వీరిలో 47 మంది పేర్లను మార్చి 28, 2023న తొలగించారు. పుల్కిత్ ఆర్య, మరో ఇద్దరు నిందితులకు ఉత్తరాఖండ్ స్థానిక కోర్టు జీవిత ఖైదు విధించింది.

# దేశ వ్యాప్తంగా విజృంభిస్తోన్న కరోనా

మొదటిపేజీ తరువాయి నిండిపోయాయి. క్రమంగా భారతదేశంలో కూడా కరోనా వేగంగా వ్యాప్తి చెందుతోంది. దేశంలో 1,828 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. 15 మంది కరోనాతో మృతి చెందారు. అందులో ఆరుగురు మహారాష్ట్రకు చెందిన వారు ఉన్నారు. గుజరాత్‌లో గురువారం ఆరు కొత్త కేసులు నమోదయ్యాయి. వారిలో 8 నెలల శిశువు కూడా ఉంది. ప్రస్తుతం ఆ శిశువు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. కేరళలో మొత్తం 727 యాక్టివ్ కేసులు నమోదు అయ్యాయి. రాష్ట్రంలో ఓమిక్రాన్ వేరియంట్ కేసులు పెరుగుతున్నాయని ముఖ్యమంత్రి విజయన్ ధృవీకరించారు. జనవరి నుంచి మహారాష్ట్ర కోవిడ్ పరీక్షలు నిర్వహించగా మొత్తం ఇప్పటి వలరకు 9,500 కి పైగా కేసులు నమోదు అయ్యాయి. గురువారం ఒక్క రోజే 79 కొత్త కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది. ముంబైలో 373 కేసులు పెరిగాయి. జమ్మూ కాశ్మీర్‌లో గురువారం రెండు కొత్త కేసులు నిర్ధారించారు. అటు ఏపీలోనూ కరోనా కేసులు నమోదు అవుతున్నాయి. దేశ వ్యాప్తంగా క్రమంగా కరోనా కేసులు పెరుగుతునే ఉన్నాయి. కరోనాలో అనేక కొత్త రకాలు వస్తున్నాయని ఇటీవల తెలిపింది.

# వాస్తవాల ప్రాతిపదికన పథకాలు తీసుకొస్తాం

ప్రాంగణంలో యంగ్ లైవ్స్ రౌండ్ – 7 సర్వే నివేదికను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. సర్వే నివేదికలు విధాన రూపకల్పనలో ప్రభుత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్షేత్రస్థాయి అధ్యయనాల వల్ల ప్రభుత్వ విధానాల్లో ఏవైనా లోటు పాట్లు ఉంటే సవరించుకోవచ్చని చెప్పారు. తెలంగాణలో విద్య, వైద్యం, పౌష్టికాహారం కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పాఠశాలల్లో ప్రభుత్వ హాస్టల్లలో మెరుగైన విద్యతో పాటు, మెరుగైన భోజన సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. సరైన పౌష్టికాహారం లేకపోతే విద్యార్థులు విద్య మీద దృష్టి సారించలేకపోతున్నారని అన్నారు. ఒక ఆదివాసి బిడ్డగా తనకు ఆకలి బాధ తెలుసన్నారు. అందుకే ఎక్కడ ఫుడ్ గ్యాప్స్ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అమ్మాయిల్లో రక్తహీనతను నివారించేందుకు పోషకాలతో కూడిన చిక్కిల పంపిణీ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. సెస్ నిర్వహిస్తున్న సర్వేలకు, అధ్యయనాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం పూర్తిస్థాయిలో ఉంటుందన్నారు. సెస్ ఇచ్చే వాస్తవాల ప్రాతిపదికన ప్రజా సంక్షేమం కోసం మరిన్ని పథకాలు తీసుకొస్తామన్నారు. సర్వేలు కేవలం సర్వేల కోసమే జరగకూడదని.. ప్రజల సమస్యలు, అభివృద్ధి ఆకాంక్షలు, విధానపరమైన లోటు పాట్లు తెలిపేలా సర్వేలు జరగాలని అన్నారు.

# సీబీఐకి చిక్కిన ఈడీ అధికారి

మొదటిపేజీ తరువాయి ఢెంకనల్‌కు చెందిన స్టోన్ మైనింగ్ ఆపరేటర్ రతికంత రౌత్‌పై గతంలో ఒక ఈడీ కేసు నమోదైంది. ఈ కేసులో రతికంత రౌత్‌కు సపోర్ట్ చేసేందుకు అతని వద్ద నుంచి చింతన్ రఘువంశీ రూ.5 కోట్లు లంచం డిమాండ్ చేశారు. దానికి రతికంత రౌత్ ఒప్పుకున్నారు.ఇందులో భాగంగానే రూ.5 కోట్ల లంచంలో మొదటి వాయిదా కింద రూ.20 లక్షలు.. చింతన్ రఘువంశీకి.. రతికంత రౌత్ ఇస్తున్నట్లు సమాచారం అందుకున్న సీబీఐ అధికారులు.. వల వేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు.దీనిపై సీబీఐ అధికారులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ప్రకారం.. ఈ ఏడాది మార్చిలో భువనేశ్వర్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణ కోసం పిలిచారని.. సీబీఐ అధికారులకు రతికంత రౌత్ ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో చింతన్ రఘువంశీ తనను ఆయన ఛాంబర్‌కు పిలిచి.. ఆ కేసులో ఉపశమనం కల్పించడానికి భగతి అనే వ్యక్తిని కలవాలని సూచించినట్లు రతికంత రౌత్ సీబీఐ అధికారులకు చెప్పారు. అప్పటి నుంచి భగతి అనే వ్యక్తి రౌత్‌తో ఫోన్‌లో సంప్రదించాడని.. డబ్బులు చెల్లించి సమస్యను పరిష్కరించుకోవాలని చింతన్ రఘువంశీ.. రతికంత రౌత్‌పై ఒత్తిడి




తీసుకువచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# కేసీఆర్ ఆ ఆధారాలు బయటపెట్టు

మొదటిపేజీ తరువాయి బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతుందంటూ కవిత చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇది డాడీ, డాటర్ సమస్య.. సిస్టర్, బ్రదర్ సమస్య.. ఇది ఒక కుటుంబ సమస్య అని విమర్శించారు. ఆస్తులు, పదవుల పంచాయితీ ఇదని.. వాళ్ల డ్రామాలో తాము భాగస్వామ్యం కాబోమని స్పష్టం చేశారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిగాయో... మాజీ సీఎం కేసీఆర్ ఆ ఆధారాలను బయట పెట్టాలని సవాల్ చేశారు. ఇది తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని అన్నారు. కవిత ఎపిసోడ్‌పై బీజేపీ నేతలు స్పందించవద్దని కిషన్‌రెడ్డి ఆదేశించారు.

# అటవీ చట్టాలు సంస్కరించండి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఇందిరా సౌరగిరి జల వికాసం' పథకం పేరిట పోడు భూములను రైతులు సద్యం చేసుకునేందుకు వీలుగా సౌర విద్యుత్తు – పంపుసెట్లను అందించి నీటి పారుదల వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు. సీఎస్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకం ఫలితాలు అడవుల్లోని ప్రతి గిరిజనుడికి అందుతాయని చెప్పారు. కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి మనీష్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న పథకాలను ప్రశంసించారు. సమర్థవంతంగా ఆయా పథకాల అమలుకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి శరత్, ట్రైఫైడ్ ఎండీ హృదేశ్ కుమార్, ఛత్తీసగఢ్ గిరిజన సంక్షేమశాఖ అధికారి సోన్‌మోని బోరో పాల్గొన్నారు.

**– ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యం ఇవ్వండి**

గిరిజన ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఐటీడీఏ పీఓలను మంత్రి సీతక్క కోరారు. హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో ఐటీడీఏ పీవోలతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఐటీడీఏ పరిధిలో ట్రైబల్ మ్యూజియం, విద్యార్థులకు లైబ్రరీ రీడింగ్ హాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.



ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో వాగుల మీద వంతెనల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని, అంగన్‌వాడీల బలోపేతానికి చర్యలు చేపట్టాలన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో అస్తవ్యస్త పాలన

మొదటిపేజీ తరువాయి రూ.21వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అవినీతికి ఆస్కారం లేకుండా పని చేయాలన్నారు. తప్పులు చేసే అధికారులు ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. గత పదేళ్లలో అధికారుల అలసత్వం, అవినీతి ఎక్కువగా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటిన్నంటినీ విడనాడాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటిని సక్రమంగా అమలు చేయడంలో కలెక్టర్లు ముఖ్యభూమిక పోషించాలని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో లేకపోయినా సన్నబియ్యం ఇస్తున్నందున ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందన్నారు.

# 55 సూపరింటెండెంట్లకు నోటీసులు

ఫిర్యాదులొచ్చాయి. దీనిపై సర్కారు విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఆ నివేదిక సర్కారు అందింది. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ చర్యలకు ఉపక్రమించింది.

మొత్తం 55 మంది ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చింది. ఇందులో తెలంగాణ వైద్యవిధాన పరిషత్ పరిధిలోని 40ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్.. వైద్యవిద్య సంచాలకుల పరిధిలోని 15 ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు డీఎంఈ నరేంద్రకుమార్‌షోకాజ్ నోటీసులిచ్చారు. మెనూ పాటించని, రోజూ ఒకే తరహా భోజనం పెట్టేవారిని, పరిశుభ్రత పాటించని కాంట్రాక్టర్లను తక్షణమే తొలగించాలని కలెక్టర్లను వైద్య శాఖ ఆదేశించింది. ఆస్పత్రుల్లో వెంటనే ప్రత్నామ్నాయ ఏర్పాట్లు చేయాలని



మొదటిపేజీ తరువాయి

# టైటిల్ నిర్ధారించే అధికారం తహసీల్దార్‌కు లేదు

తొలిఅడుగు, హైదరాబాద్ : ఎలాంటి నిబంధనలను ప్రస్తావించకుండా, భూమిపై టైటిల్‌ను నిర్ణయించే అధికారం తహసీల్దార్‌కు లేదని హైకోర్టు స్పష్టం చేసింది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అల్వాల్‌లో ఓల్డ్ సర్వే 380 నెంబర్‌లోని దాదాపు 5 ఎకరాల తోట్ల కారా?నా భూమిని ప్రభుత్వ భూమిగా నిర్ధారిస్తూ 2019లో తహసీల్దార్ జారీచేసిన ఉత్తర్వులను కొట్టివేసింది. ఆ భూమిని ప్రభుత్వ భూమిగా ప్రకటించడం చెల్లదని పేర్కొంటూ మహమ్మద్ నిజాముద్దీన్ అనే వ్యక్తి నుంచి ప్లాట్లు కొనుగోలు చేసిన 40మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఏ అధికారం ద్వారా తహసీల్దార్ ఉత్తర్వులు జారీ చేశారని ప్రశ్నించింది. ఒకవేళ పిటిషనర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఉంటే భూదురాక్రమణ నిరోధక చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. రెవెన్యూ రికార్డులు, ఎంట్రీలు భూమిపై ఎలాంటి హక్కును నిర్ధారించలేవని, ఆఅధికారం తహసీల్దార్‌కు లేదని పేర్కొంది. ప్రభుత్వ భూమి అటూ తహసీల్దారు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేసింది.



# ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడండి

**– శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కు ఎమ్మెల్యే సూచన**

**– జోనల్ కమిషనర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**



తొలిఅడుగు / శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ గా నియమితులైన శుభసందర్భంగా హేమంత్ బోర?డేను శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు శ్రీ రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ... శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని వివరించారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడాలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలన్నారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని, మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడాలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని పీఏసీ చైర్మన్ గాంధీ జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. దీని పై జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే సానుకూలంగా స్పందించారు.

# ప్రజా సంక్షేమానికి స్వచ్ఛంద సంస్థలు వారధి



**– ఏసీపీ మాధవి**

తొలిఅడుగు, హుజురాబాద్, మే 30 : ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలు ప్రజలకు పూర్తిగా చేరాలంటే అధికార యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థల (%చీ+రాం%) పాత్ర ఎంతో కీలకమని హుజురాబాద్ ఏసీపీ మాధవి అన్నారు. స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. శుక్రవారం, హుజురాబాద్‌కు నూతనంగా వచ్చిన ఏసీపీ మాధవిని పీవీ సేవా సమితి ప్రతినిధులు, సిద్ధార్థ్ నగర్ సొసైటీ అధ్యక్షులు సాగి వీరభద్ర రావు ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఏసీపీ మాధవిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పీవీ సేవా సమితి, సిద్ధార్థ్ నగర్ అధ్యక్షులు తూము వెంకట రెడ్డి, సాగి వీరభద్ర రావు, బి. మనోజ్, విశ్రాంత పీడీ రాజి రెడ్డి, మురికి గౌరీశంకర్, సీడ్స్ సంపత్ రావు, బిల్డర్ శ్రీనివాస్ రావు, ముక్కెర కన్నయ్య, దొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ మండల కేంద్రంలో శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలులి...

తొలి అడుగు, హుజురాబాద్, మే 30 : కమలాపూర్ మండల కేంద్రంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోనైనది ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండపు చరణ్ పటేల్ బాలసాని రమేష్ గౌడ్ పోడేటి బిక్షపతి కొండపాక మనీష్ మార్కెట్ డైరెక్టర్ మిల్కూరు శ్రీనివాస్ మాట్ల రవీందర్ పెరుమాండ్ల పరుశరాములు విష్ణు దాసు వంశీధర్ రావు పైసా శరత్ ఆడపు శ్రీకాంత్ దర్మల శ్రీకాంత్ గూడెపు మొగిలయ్య డాక్టర్ యుగంధర్ డాక్టర్ రాజు ఆన్ కార్ అశోక్ మస్న చంద్రశేఖర్ మాట్ల రాజేష్ వైనాల వంశీ తదితరులు పాల్గొని రాష్ట్ర మంత్రిగా తన మేధస్సును ఉపయోగించి అపారమైన సేవ చేస్తున్న శ్రీధర్ బాబు గారు ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరారు .



# ఖమ్మం జిల్లాలో నకిలీ విత్తనాలు కలకాలం



తొలిఅడుగు, ఏన్కూరు, మే 30 : ఏన్కూరు మండలం ఏనుకూరు మండలంలో నకిలీ విత్తనాలు కలకాలం రేపుతున్నాయి సమావేశమయ్యాయి కుటీర పరిశ్రమలుగా నకిలీ పత్తి విత్తనాలు తయారు చేస్తున్న స్థావరంపై పోలీసులు దాడి 3 వేరు వేరు కేసుల్లో 14 లక్షల విలువచేసే 560 కిలోల నకిలీ విత్తనాలు పట్టుకున్నారని 9 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు కేసు విచారణ కొనసాగుతుందని అన్నారు ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు అన్యాయమైన విత్తనాలు అందేలా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాలు పేరుతో నాసిరకం నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు అన్నారు ముఖ్యంగా రైతుల సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటించాలని తక్కువ ధరలకు తెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి మోసపోవద్దని అన్నారు కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి తక్కువ డబ్బుకు విత్తనాలను ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తున్నట్టు మీడియా సమావేశంలో తెలిపారు.

# ఘనంగా ఐటి మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

తొలిఅడుగు, ధర్మపురి, మే 30 : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి ఆదేశాల మెరకు...వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి 56వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ సర్పంచ్ లు,%ూవీజ% డైరెక్టర్స్, మాజీ ఉప సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు, మండల యూత్ కాంగ్రెస్, బీసీ సెల్, ఎస్సి సెల్ నాయకులు, సోషల్ మీడియా, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి వ్యాఖ్యలు అర్ధరహితం..

**– పాకిస్తాన్ ఒప్పుకున్న కాంగ్రెస్ ఒప్పుకోవడం లేదు..– బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్...**



తొలిఅడుగు, ధర్మపురి, మే 30 : పెగడపెల్లి: ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ కు జరిగిన ధన, మాన, ప్రాణ నష్టాన్ని పాకిస్తాన్ ఒప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒప్పుకోవడం లేదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యమ్ విమర్శించారు. పహాల్గామ్ సంఘటన జరిగి పదిహేను రోజులు గడవక ముందే పాకిస్తాన్ లోని తొమ్మిది తీవ్రవాద స్థావరాలను పెల్చివేసి పదకొండు ఎయిర్ బేస్ లను కూల్చివేచి 170 మందికి పైగా తీవ్రవాదులను మట్టి కరిపించి నలభై రెండు మంది పాక్ ఆర్మీని చంపి తగిన బుద్ధి చెప్పితే పాకిస్తాన్ కాళ్ళ బేరానికి వస్తే సీజ్ ఫైర్ చేసినందుకు కాంగ్రెస్ పార్టీకి వచ్చిన నొప్పి ఏంటని ప్రశ్నించారు.కాంగ్రెస్ హయాంలో చైనా ఆక్రమించిన భారత భూభాగాన్ని నరేంద్ర మోదీ హయాంలో జరిగినట్లు ముఖ్యమంత్రి హోదాలో తప్పుడు ప్రచారం చేయడం దేశాన్ని అవమానించడమేనని వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.సీజ్ ఫైర్ విషయంలో ఏదేశం ప్రమేయం లేదని ప్రధానమంత్రి, హోమ్ శాఖ మంత్రి, రక్షణ శాఖ మంత్రి స్పష్టంగా చెప్పినప్పటికి అదే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు పదే పదే వల్లే వేయడం స్వదేశాన్ని అవమానించడమేనని అన్నారు. భారత్ జోడో యాత్రలో భాగంగా చివరి రోజున జమ్ము కాశ్మీర్ లో ఉగ్రవాదులను దగ్గరినుండి చూశానని వాళ్లు నాతో మాట్లాడాలని అన్నారని చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతమో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదులకు భారత్ లో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఏమైనా అన్నదమ్ముల కొడుకులా అని ప్రశ్నించారు. ఉగ్రవాదుల గురించి మాట్లాడే కాంగ్రెస్ నాయకులు ఉగ్రవాదులు రాహుల్ ను కలిసి మాట్లాడాలి అన్న విషయంలో ఎందుకు స్పందించడం లేదన్నారు.దేశ సైనికులను అవమానిస్తున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సైనికులకు స్వేచ్ఛ లేదని కాల్పులు జరపాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరని అందుకే వేలాది సైనికులు మరణించారని అన్నారు. ఇంటి దొంగను ఈశ్వరుడు అయినా పట్టలేడు అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారం ఉందని ఎద్దేవాచేశారు.పాకిస్తాన్ తో యుద్ధం ఎందుకు జరుపలేదని ప్రశ్నించిన రాహుల్ ఇందిరమ్మ హయాంలో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో ఇందిరాగాంధీ నిర్ణయం భేష్ అంటున్న రాహుల్ మరి అదే సమయంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను ఎందుకు స్వాదీనం చేసుకోలేదో సమాధానం చెప్పాలన్నారు. దేశ రక్షణకు సంబందించిన రహస్యాలు గోప్యంగా ఉంచుతారని అవి ఎవరికి చెప్పాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు పాకిస్తాన్ లో ఎక్కువ ట్రెండ్ అవుతున్నాయంటే కాంగ్రెస్ పార్టీలో పాకిస్తాన్ ప్రేమికులు ఎక్కువగా ఉన్నారని అర్థం అవుతుందని అన్నారు..రాహుల్, రేవంతుల రాశిఫలాలు ఫలాలు ఒక్కటేనని వారికి శనిగ్రహం సోకిందని అందుకే మతి భ్రమించినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవాచేశారు.

## ప్రభుత్వ బడుల్లో పిల్లల్ని చేర్పించాలి..




తొలిఅడుగు, ములుగు, మే 30 : ప్రభుత్వ బడుల్లో తమ పిల్లల్ని చేర్పిస్తేనే మంచి భవిష్యత్తు ఉంటుందని ములుగు ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ములుగులో ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు గ్రామస్తులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం సకల ఏర్పాట్లు చేసిందన్నారు. కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతాడి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మహంకాళి, నాయకులు కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, స్వదేశ్, వెంకటేశం, ముత్యం రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలి



తొలి అడుగు, చిన్నకోడూరు, మే 30 : చిన్నకోడూరు, మండల పరిధిలోని తల్లిదండ్రులు బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడిలో చేర్పించి పాఠశాలను బలోపేతం చేయాలని రామంచ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్ అన్నారు. శుక్రవారం రామంచ గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించి తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతిరోజు విద్యార్థులను పాఠశాలకు పంపించాలన్నారు. మన పాఠశాలలో అమలు జరుగుతున్న బోధనా రీతులు, దాతల సాయంతో చేయూతనందిస్తున్న కార్యక్రమాలను ప్రైవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి మన పాఠశాలలో చేరేలా చూడాలని కోరారు. మన పాఠశాలను ఆదర్శంగా నిలిపేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. మేము ప్రత్యేక కృషికి తోడు మన ప్రభుత్వ పాఠశాల పటిష్టతలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థులు యుకేజీలో కొత్తగా జాయిన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ కుమార్, వరప్రసాద్, యాదయ్య, సునీత, వాణి లతోపాటు తల్లిదండ్రులు స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువులో చేప పిల్లలను పోసిన ఫిషర్మెన్ గుండు వెంకటేష్



తొలిఅడుగు, చిన్నకోడూరు, మే 30 : చిన్నకోడూరు గ్రామంపెద్ద చెరువులో పిసరు మాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్ చేప పిల్లలను పోయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు చేప పిల్లలు పెద్దగా అయినాక అమ్ముకుంటే కిలోకు 500 నుండి 600 దాకా ధర పలుకుతుంది వీటి వలన గంగపుత్రులు అందరూ అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు.

## మణుగూరు ఓపెన్ కాస్ట్ విస్తరణలో భూ నిర్వాసితుల న్యాయమైన హక్కుల సాధనకు మెరుగైన నష్టపరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్, శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**- బిఆర్ఎస్ పార్టీ మణుగూరు తరపున స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుమకి మెమోరాండం**



తొలిఅడుగు, మణుగూరు, మే 30 : భద్రాద్రి కొతతగూడం జిల్లా మణుగూరు మండల పరిధిలోని మణుగూరు, తిరుమల్లపురం, రామానుజవరం గ్రామాల రెవెన్యూ భూభాగంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్టు చేపట్టడం వల్ల అనేక గిరిజన మరియు గిరిజనేతర రైతులు తమ జీవనాధారమైన సాగు భూములను కోల్పోతున్నారు. ఈ భూముల్లో రెండు పంటలు పండే వ్యవసాయ భూములు అధికంగా ఉండటంతో రైతులు జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోంది.

**రైతులకు ఎదురయ్యే ప్రధాన సమస్యలు:**

అధిక సారవంతమైన భూముల నష్టం. ఈ ప్రాంత రైతులు వ్యవసాయమే జీవనాధారం ఉన్న క్రమంలో, భూసేకరణ వల్ల వారి ఆదాయ మార్గం పూరితగా నిలిచిపోతుంది.ప్రజల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతుంది.నదీ పరివాహక ప్రాంతాల్లో చేపల వేట, వ్యవసాయ ఆధారిత ఉపాధి నశించిపోతున్న కారణంగా అనేక కుటుంబాలు నిరుద్యోగంగా మారతాయి.గిరిజన హక్కుల హరణ చట్టబద్ధంగా గిరిజనులకు భూమిపై హక్కు ఉన్నప్పటికీ,భూసేకరణలో వారికి తక్కువ పరిహారం ఇచ్చే విధంగా ప్రభుతవ యంత్రంగం వ్యవహరిస్తోంది. రెండోసారి భూమి కోల్పోతున్న రైతుల దుస్థితి దారుణంగా ఉంది. కొందరు రైతులు ఇప్పటికే గతంలో ఓసి ప్రాజెక్టు కోసం భూములని కోల్పోయి తక్కువ పరిహారం పొందారు. ఇప్పుడు మరోసారి వారి మిగిలిన భూములు కోల్పోతుండడంతో, ఈ రైతులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. భారత ప్రభుత్వం 2013లో అమలు చేసిన సరైన నష్టపరిహారం మరియు పారదర్శికతతో కూడిన భూ సేకరణ, పునరావాసం మరియు పునర స్థాపన చట్టం (%బాూ==ూష్ –% 2013) ప్రకారం, భూమి కోల్పోతున్న రైతులు/వ్యక్తులకు కేవలం నష్టపరిహారం మాత్రమే కాకుండా పునరావాసం, పునరస్థాపన, ఉద్యాగ అవకాశాలు, జీవన భృతి తదితర హక్కులు హామీగా ఇవ్వాలి. ఈ చట్టంలోని మౌలిక ఉద్దేశ్యాల ప్రకారం, భూమిని కోల్పోతున్న ప్రతి ఒక్కరికి సరైన సమాన న్యాయం జరగాలి.

**ప్రభుత్వాన్ని, సింగరేణి సంస్థను కోరే ప్రధాన డిమాండ్లు:**

భూమి కోల్పోతున్న రైతులకు కనీసం ?40 లక్షల ఎకరానికి పరిహారం చెల్లించాలి.రెట్టింపు నష్టపరిహారం ఇదే ప్రాజెక్టు కింద రెండోసారి భూములు కోల్పోతున్న రైతులకు రెట్టింపు పరిహారం ఇవ్వాలి. %=�ڈ=% ష్టాకేజీ ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబాలకు రీయాబిలిటేషన్ %డ% రీసెటిల్మెంట్ ప్యాకేజీ కింద గృహనిర్వాణ స్థలాలు, నెలకు కనీసం ?25,000 జీవన భృతి మరియు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలి. సింగరేణి ఉద్యోగ హామీ, భూమి కోల్పోతున్న ప్రతి కుటుంబానికి శాశ్వత ఉద్యోగం కల్పించాలి. ఎంజాయ్మెంట్ హక్కు కలిగిన రైతులకు నష్టపరిహారం సర్వేలో నామినల్ రికార్డు కలిగిన రైతులను విస్మరించకుండా వారికి కూడా నష్టపరిహారం అందేలా చూడాలి. మణుగూరు చెరువు ఫిషర్ మాన్ సొసైటీ సభ్యులకు ప్రత్యేక %=డ=% ప్యాకేజ్ ఈ పరిధిలో ఉన్న మత్స్యకారులకు ప్రత్యేక ఆర్థిక సాయం మరియు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి. కుల, మత వివక్ష లేకుండా భూ నిర్వాసితులందరికీ సముచిత న్యాయం చేయాలి. మణుగూరు మండలంలో భూసేకరణ ప్రక్రియను ప్రారంభంచే ముందు, ఇప్పటికే సింగరేణి ప్రభావిత రాజుపేట మరియు విటల్ రావు నగర్ గ్రామాలకు సంబంధించిన పునరావాస ఏర్పాట్లు పూర్తి చేయాలి. తదనంతరం మాత్రమే మణుగూరు, తిరుమల్లపురం, రామానుజవరం గ్రామాల భూసేకరణను చేపట్టాలి. భూములను కోల్పోతున్న రైతులకు తగిన పరిహారం,ఉద్యోగాలు,పునరావాసం కల్పించకపోతే, మేము మణుగూరు ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్టును అడ్డుకునే ఉద్యమాన్ని ప్రారంభిస్తామని బిఆర్ఎస్ పార్టీ మణుగూరు తరపున స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుమకి మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ సొసైటీ అధ్యక్షుడు మణుగూరు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు బిఆర్ఎస్ పార్టీ పట్టణ కన్వీనర్ కుంట లక్ష్మణ్, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముత్యం బాబు, వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీను, ఆవుల నరసింహారావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వేర్పుల సురేష్, జావిద్ పాషా, బర్ల సురేష్, పద్దం శ్రీను, ముత్యం రమేష్, కంపెల నాగేశ్వరరావు, పద్దం నాగేశ్వరరావు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## తుల్జా భాయ్ వర్ధంతి సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



తొలిఅడుగు, జనగామ, మే30 : జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యుడు సల్ల మహేష్ తల్లి సల్ల తుల్జా భాయ్ రెండోవ వర్ధంతి సందర్భంగా వారి భర్త సల్ల రమేష్ కుటుంబ సభ్యులు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆద్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి తన తల్లి ని స్మరించుకోవడం జరిగింది. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ... సల్ల తుల్జా భాయ్ జ్ఞాపకార్థం సందర్భంగా అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారి భర్త సల్ల రమేష్ కి వారి కుటుంబసభ్యులకు అమ్మ ఫౌండేషన్ టీమ్ తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్క టీమ్ సభ్యులకు పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పుడు యువత సమాజ సేవలో పాల్గొని పది మంది ఆకలి తీర్చాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు బోట్ల సాయి, పండగ నరేష్,తుంగ సతీష్,సల్ల నరేష్, మహేష్, రాకేష్, మద్దెల కార్తిక్, బింగి నర్సింహులు, మహమ్మద్ యాకూబ్, విక్కీ, గోపాల్, మహమ్మద్ మోయిన్, కనకరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు సిఐ నాగబాబును మర్యాదపూర్వకంగా కలిసిన మణుగూరు ఆదివాసి జేఏసీ నాయకులు

తొలిఅడుగు, మణుగూరు, మే 30 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని మణుగూరు ఆదివాసి జేఏసీ నాయకులు కొత్తగా మణుగూరు పోలీస్ స్టేషన్ సిఐగా బాధ్యతలు తీసుకున్న సీఐ నాగబాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించడం జరిగింది. ఏజెన్సీ ఏరియా అయినా మణుగూరు మండలంలో ఆదివాసీలకు రక్షణ కవచంగా ఉన్న 1/70 చట్టం, పిసా చట్టం,అమలుకు నోచుకోవడం లేదు అని, 1/70 చట్టాన్ని పిసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి ఆదివాసీ చట్టాలను కాపాడాలి అని అన్నారు. గ్రామాలలో పటిష్ట నిఘా పెట్టి అల్లర్లు దొంగతనాలు జరగకుండా చూడాలని, యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సిఐ నాగబాబు మాట్లాడుతూ మీరు న్యాయబద్ధమైన సమస్యలు తీసుకువస్తే నేను ఎప్పుడు మీకు అండగా ఉంటానని మీరు చెప్పిన అన్ని విషయాలలో సహాయ సహకారాలు అందిస్తానని మీరు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మణుగూరు ఎస్సై మేడ ప్రసాదు, మణుగూరు జేఏసీ అధ్యక్షుడు సోడే రవికుమార్ దొర, ఆదివాసి సేన రాష్ట్ర నాయకుడు వజ్జ జ్యోతిబసు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు మండల అధ్యక్షుడు సోలం హరిశంకర్, బుచ్చి రాములు, గనిబోయిన ముత్తయ్య, పూనెం రమేష్, మండారి కృష్ణ, కోడి నాగరాజు, జోగ సురేంద్ర ప్రసాద్, కాటిబోయిన నరసింహారావు, సోడే వెంకటేశ్వర్లు, పూనెం నాగరాజు, ఇర్ప రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి జీఎం సివిల్ గా ఆదివాసీ ముద్దుబిడ్డ ధనసరి వెంకటేశ్వర్లు



**- ఘనంగా సత్కరించిన మణుగూరు ఆదివాసీ జేఏసీ నాయకులు**

తొలిఅడుగు, మణుగూరు, మే 30 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా సివిల్ విభాగంలో వివిధ హోదాలలో పనిచేసి జిఎం సివిల్ గా కొత్తగూడెం బదిలీపై వెళుతున్న ధనసరి వెంకటేశ్వర్లుని మణుగూరు ఆదివాసీ జేఏసీ నాయకులు ఆయన కార్యాలయంలో శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మణుగూరు ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ రెండు వేల పదిహేనులో సివిల్ యస్ ఈ గా మణుగూరులో బాధ్యతలు చేపట్టి అనంతరం డిజిఎం మరియు ఏజీఎం సివిల్ గా పదోన్నతులు సాధించి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ సివిల్ చీఫ్ గా పదవీ బాధ్యతలు చేపట్టబోతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరులో సింగరేణి ఉద్యోగులతో ఆయన మమేకమై పనిచేశారని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ఏరియాలో సింగరేణి యాజమాన్యం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అనేక కొత్త నిర్మాణాలకు, అంతర్గత రోడ్లు సకాలంలో నాణ్యతతో కూడిన పనులు పూర్తి చేయటంలో సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా సి ఎస్ ఆర్ నిధులతో సింగరేణి నిర్వాసిత మరియు ప్రభావిత గ్రామాలఅభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయడంలో వివిధ ఫంక్షన్ హాల్ నిర్మాణాలు సకాలంలో ప్రారంభించి పూర్తి చేయడంలో స్థానిక పాఠశాలలకు ఎంతో విలువైన ఫర్నిచర్ అందజేయడంలో గోదావరి వరద ముంపు గ్రామాలకు సింగరేణి సహకారం అందజేయడంలో కరోనా సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలలో ఏరియా జిఎం లకు ఆయన వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. అదేవిధంగా ఆదివాసీ దినోత్సవం కార్యక్రమంలొ అదించిన సహాయ సహకారాలు విషయంలొ ధనసరి వెంకటేశ్వర్లు పాత్ర ప్రశంసనీయమని వారు కొనియాడారు. సింగరేణి సివిల్ చీఫ్ గా వెళ్తున్నందుకు సంతోషంగా ఉన్నా మణుగూరును వదిలి వెళ్తున్నందుకు బాధాకరంగా ఉందని ఆదివాసి జేఏసీ నాయకులు దనసరి వెంకటేశ్వర్లు తో అన్నారు. అనంతరం ధనసరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చింత చచ్చిన పులుపు చావదు అలాగే నేను జిఎం హోదాలో ఉన్న ఆదివాసీలపై నాకు ప్రేమ అభిమానాలు ఉంటాయని అలాగే మళ్లీ జరిగే ఆదివాసి దినోత్సవానికి కచ్చితంగా వస్తానని మాట ఇచ్చారు. భూ నిర్వాసిత గ్రామాలలో అభివృద్ధి పనులు ఎంతవరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు పూర్తికాని పనులు ఏమైనా ఉన్నా ఇంకా అభివృద్ధి జరగాల్సిన పనులు ఉన్నా అన్నిటికీ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జేఏసీ అధ్యక్షుడు సోడే రవికుమార్ దొర, ఆదివాసి సంక్షేమ పరిషత్ మణుగూరు మండల అధ్యక్షుడు సోలం హరిశంకర్, బుచ్చి రాములు, గనిబోయిన ముత్తయ్య, పూనెం రమేష్, మండారి కృష్ణ, కోడి నాగరాజు, జోగ సురేంద్ర ప్రసాద్, కాటిబోయిన నరసింహారావు, సోడే వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఒక గూటి పక్షులే...!



**- అవినీతిపరులకు కాంగ్రెస్ పార్టీలో చోటు లేదు**
**- కుటుంబ కలహాలతో గజ్వేల్ ను గాలికొదిలేసిన కేసిఆర్**
**- రాష్ట్రాన్ని...దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న సీఎం రేవంత్ రెడ్డి**
**- డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి**

తొలిఅడుగు, గజ్వేల్, మే 30 : కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి చెపుతున్నట్లుగా టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఒక గూటి పక్షులేనన్న వాస్తవం బయటపడిందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలనే నీతిని పెద్దలు ఇప్పటికి గుర్తు చేస్తుంటారని, అయితే ఇంట గెలవని కేసీఆర్ గజ్వేల్ ను ఇంకా ఏమి ఉద్ధరిస్తారని ఎద్దేవా చేశారు. కమిషన్ల కోసం అభివృద్ధి పేరిట అరచేతిలో వైకుంఠం చూపి ప్రజలను తప్పుదోవ పట్టించగా, అధికారం కోల్పోగానే ఫా%శీ%హౌజ్ కే పరిమితమైనట్లు విమర్శించారు. గజ్వేల్ ప్రజలు కేసీఆర్ ను నమ్మి మూడుసార్లు గెలిపిస్తే ఇక్కడి నేతలు, ప్రజలకు అపాయింట్మెంట్ కరువైందని తెలిపారు. సాహసోపేత పథకాలతో రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న సీఎం రేవంత్ రెడ్డి పేరును నిత్యం జపం చేస్తున్న కేటీఆర్, హరీష్ రావులు తమ ఆస్తులను కాపాడుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను నమ్మించి గొంతు కోసే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి బయటపడుతుండడాన్ని ప్రజలు గ్రహించి వారిని ఛీ కొడుతున్నట్లు ఎద్దేవా చేశారు. కాగా కాంగ్రెస్ పార్టీలో అవినీతిపరులకు చోటు లేదని పేర్కొంటూ కెసిఆర్ కుటుంబ అక్రమాలు బయటపడుతుండడాన్ని గుర్తించి వారు సరికొత్త డ్రామాకు తెరలేపినట్లు చెప్పారు. నిర్వాసితులు, ముంపు బాధితుల సొమ్మును కాజేసిన కెసిఆర్ కుటుంబానికి ఉసురు తగిలిందని అన్నారు. కాగా గజ్వేల్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉండగా, అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుండగా, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్, పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, లీగల్ సెల్ నేత సాజిద్ బేగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, యాదగిరి, డాక్టర్ వహీద్, నాయకులు సుఖేందర్ రెడ్డి, సమీర్, అజహర్ గుంటుకు శ్రీనివాస్, శేఖర్, జహీర్, రేగొండ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, దప్పు గణేష్, బాలు, అరుణ్, రమేష్, ఆజ్గర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం కింద అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రుణాలు మంజూరు చేయాలి



తొలిఅడుగు, గజ్వేల్, మే 30 : తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ వికాసం కింద తెలంగాణ రాష్ట్ర ప్రజల సొమ్ము 6000 కోట్ల రూపాయలను అప్పనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఇచ్చే ప్రయత్నం చేయడం రాజీవ్ యువ వికాస్ పథకం కింద కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు 6000 కోట్ల రూపాయలను పంచి పెట్టడం చాలా దారుణమని తీవ్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం పై రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు అసలైన అర్హులను పక్కకు పెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులకు 6000 కోట్ల రూపాయలను పంచడం ఏమిటని ప్రశ్నించారు తెలంగాణ రాష్ట్రం దివాలా అంచులో ఉందని అప్పులు పుట్టడం లేదని స్వయంగా ముఖ్యమంత్రి మాట్లాడడం చాలా దారుణం అన్నారు అలాంటప్పుడు 6000 కోట్ల రూపాయలను స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పంచడానికి రంగం సిద్ధం చేసుకున్నారు, రాజీవ్ యువ వికాసం కింద అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి లోన్లు మంజూరు చేయాలని కులమత బేధాలు లేకుండా పార్టీలకు అతీతంగా ఇవ్వాలని వంటేరు వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు ప్రభుత్వంలో ఉన్న ఏ ముఖ్యమంత్రి కూడా ఇతర రాష్ట్రాలతో అభివృద్ధిలో పోటీపడాలని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజానీకానికి అందించాలని తెలిపారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం భిన్నంగా నడుస్తుంది తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చి దీపమున్నంగానే ఇల్లు చక్కగా పెట్టుకోవాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర ప్రజాధనాన్ని అప్పనంగా స్వచ్ఛందంగా అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మే పరిస్థితిలో లేరు కాబట్టి కమిషన్లతో స్కాములతో అవినీతి అక్రమాలతో సెటిల్మెంట్ లతో కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు గ్రామస్థాయి నాయకుల నుండి ఎమ్మెల్యేలు మంత్రులు, ముఖ్యమంత్రి వరకు తెలంగాణ రాష్ట్రాన్ని దోపిడి చేస్తూ దోచుకు తింటున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు మీద కాలయాపన చేస్తూ కెసిఆర్ గారిని హరీష్ రావు గారిని ప్రజలలో చులకన చేస్తూ పూటకో డైవర్షన్ రాజకీయాలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు చాలా చైతన్యవంతులని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం గురించి రేవంత్ రెడ్డి గురించి పూర్తిస్థాయిలో అర్థమైందని దానిలో భాగంగానే సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెడతారని బిఆర్ఎస్ పార్టీని వన్ సైడ్ గా గెలిపిస్తారని అభద్రతాభావంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు పోకపోవడం చాలా దారుణమని తెలిపారు గ్రామాలలో పారిశుద్ధ్యం కొంటూ వేసిందన్నారు గ్రామాల యొక్క ఆర్థిక పరిస్థితి దిగజారింది అన్నారు గ్రామాలలో అపరిశుభ్రంగా ఉండడంతో ప్రబలిస్తున్నాయని తెలిపారు కాళేశ్వరం విషయంలో ఎలాంటి వాళ్ళు పిల్లలు కొంగిపోయిన విషయంలో కమిషన్ వేయడం జరిగింది ఆ కమిషన్ పూర్తిస్థాయిలో నివేదికలను ఇంకా సమర్పించడం లేదు అని తెలిపారు అది ఎందుకు పొంగిందో కారణాలు కట్టిన కంపెనీ ఇప్పటివరకు తెలుపలేదన్నారు కానీ కాంగ్రెస్ నాయకులు దానిని హైలెట్ చేస్తూ రాజకీయ లబ్ధి పొందుతున్నారని మండిపడ్డారు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం కేవలం 94 వేల కోట్లు మాత్రమే ఖర్చుపెడితే లక్ష కోట్ల స్టాంప్ జరిగిందని కాంగ్రెస్ నాయకులు మంత్రులు ముఖ్యమంత్రి మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శమని తెలిపారు రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ను హరీష్ రావును రేవంత్ రెడ్డి బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కొత్త ప్రాజెక్టు గానీ కొత్త పథకం గాని ప్రవేశపెట్టలేదని మండిపడ్డారు 2 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి ఏ పథకానికి ఖర్చు పెట్టారు ఏ ప్రాజెక్టును కట్టారో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ కుటుంబం పై కేసీఆర్ పై అపనిందలు వేస్తున్నారని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో రాబందుల పాలన నడుస్తుందని ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు ఇన్చార్జిలు గ్రామస్థాయి నాయకులు పేద ప్రజల నడ్డి విరుస్తూ అభివృద్ధి సంక్షేమాన్ని గాలికి వదిలేస్తూ దోచుకు తింటున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి మితిమీరిందని తెలిపారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాడికి వదిలేసిన పాలనను చక్కబెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వంటేరు ప్రతాప్ రెడ్డి జిమెయిల్ చేశారు ప్రభుత్వం ఏ పథకం అమలు చేసిన పేద ప్రజలకు పథకాలు సంక్షేమాన్ని అందించాలని డిమాండ్ చేశారు కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే ఇస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు అర్హులైన వారితో ధర్నాలు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వైస్ ఎంపీపీల రాష్ట్ర వర్కింగ్ ప్రోగ్రాం ప్రెసిడెంట్ దేవి రవీందర్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీ, మాజీ వైస్ చైర్మన్ జాకియోద్దీన్, మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవీందర్, కౌన్సిలర్ మరికంటి కనకయ్య, సీనియర్ నాయకులు నర్సింగరావు, పాల రమేష్ గౌడ్, అహ్మద్, మద్ది నరేందర్ యాదగిరి తదితరులున్నారు.

# 12వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్:

**– మా కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని కమిషనర్ కి తెలియజేసిన యువ నాయకుడు పాతకోట రాజు**







తొలి అడుగు, కల్వకుర్తి, మే 30 : కల్వకుర్తి నియోజకవర్గం (ఆమనగల్లు): ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ఓల్డ్ బజార్ అనేక సమస్యలు ఉన్నాయని కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ కి తెలియజేశారు. కమిషనర్ వెంటనే స్పందించి కాలనీలో పర్యటించారు కాలనీలో ఉన్న సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు రోడ్డు సమస్య మరియు లైట్ల సమస్య వాన పడితే చాలు గుంతల మాయంగా మారిన రోడ్డులో వాటర్ నిల్వ ఉండి కాలనీవాసులకు రాకపోకలకు ఇబ్బందిగా కలుగుతుంది మాడుగుల రోడ్డుకు ప్రధాన రహదారిగా మారిన వాటర్ నిల్వ ఉండడంతో రాకపోకలకు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తుంది మీరు వెంటనే స్పందించి సిసి రోడ్డు వేయించగలరని కోరుతున్నాము దానికి కమిషనర్ వెంటనే సమస్యలను పరిశీలించి త్వరలో ప్రస్తుతం రోడ్డు లెవలింగ్ కొట్టించి త్వరలో సిసి రోడ్డు వేయిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు అలాగే సిబ్బందికి వీధిలైట్లు వెంటనే వేయమని ఆదేశాలు ఇచ్చారు అదేవిధంగా పబ్లిక్ నల్ల వద్ద డ్రైనేజీ పైపు జామై నిల్వ ఉండడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు ఈ సమస్యను వెంటల పరిష్కరించాలని సిబ్బందికి పేర్కొన్నారు కాలనీవాసులు చాలా సంతోషించారు. కాలనీ వాసులు అందరూ మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ కు మా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కాలనీవాసులు పాల్గొన్నారు.

# మేస్త్రి కుమార్తె వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయంతో పాటు పట్టుచీర

**– మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ ఆర్థిక సాయం**





తొలిఅడుగు, కల్వకుర్తి, మే 30 : కల్వకుర్తి నియోజకవర్గం (కడ్తాల్ ) కడ్తాల్ మండలంలో బాలరాజ్ మేస్త్రి సంఘం అధ్యక్షుడు కుమార్తె కల్పన వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 21000 ఆర్థిక సహాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీర కానుకగా ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అందించారు. ఆయనకు తోడు కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ పేదింటి ఆడపడుచుకు వివాహానికి ఇబ్బంది అయిన ఆదుకోవడానికి తన ట్రస్ట్ ఉందని తెలిపారు. ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేదింటి ఆడపడుచు వివాహానికి ఇబ్బంది వస్తే మేనమామల ఆదుకోవడానికి తానున్నానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ డైరెక్టర్ లయక్ ఆలీ రైతు సమితి అధ్యక్షులు మంగళపల్లి నరసింహ మాజీ వార్డు సభ్యులు రామచంద్రయ్య హెచ్ఆర్ మహేష్ కుమార్ గౌడ్ నాయకులు సాలె పాండు పాండు నాయక్ మహేష్ గౌడ్ అంజి రాజా జగన్ యాదవ్ శంకర్ శ్రీకాంత్ శ్రీను వెంకటేష్ శ్రీను నాయక్ వరికుప్పల కృష్ణ వరికుప్పల వెంకటేష్ బోసు యాదయ్య వరికుప్పల అంజయ్య రేవల్లి యాదయ్య గండికోట నరసింహ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా యువ వికాసం అమలు చేయాలి

**– లబ్ధిదారుల సంఖ్య కుదింపునకు నిబంధనల కుట్ర – బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబులి**



తొలిఅడుగు, మే 30 : తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలు, నిరుద్యోగులకై అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఒక ప్రకటనలో ద్వారా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్య పెట్టె విధంగా ఉన్నాయని ఏద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం స్థలం కేవలం అర గుంటకే పరిమితం చేయడంతో ఇందిరమ్మ లబ్దిదారులకు నిరాశే మిగిలే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం నిబంధనలు అతిక్రమిస్తే బిల్లులు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. అరగుంటలో ఇల్లుకడితే బంధువులు వస్తే మెదిలే స్థలం ఉండదని, నిర్మాణం స్థలం పెంచి తదానుగుణంగా రూ. 5 లక్షలు ఇవ్వడంతో పాటు, అర్హులైన వారందరికీ పథకం వర్తింపచెయ్యాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ గృహనిర్మాణ బిల్లులను అప్పటి బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు మూడు రంగులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టించిందన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో కూడా క్లారిటీ లేదని, ఓ వైపు సిబిల్ స్కోర్ కు సంబంధం లేదంటూనే మరో వైపు సిబిల్ స్కోర్ ఉన్నవారినే అర్హులుగా ఎంపిక చేశారన్నారు. ఇంటర్వ్యూల పేరుతో ప్రభుత్వం కాలయాపనా చేస్తూ యువతను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పథకం అమలు కూడా దశల వారీగా ఉంటుందనే ప్రచారం నడుస్తున్న తరుణంలో స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రకటించిన రుణ పరిమితికీ తగ్గట్టుగా సబ్సిడీ రుణాలు అందించాలని లకావత్ గిరిబాబు డిమాండ్ చేశారు.

# సబ్-జూనియర్ బాలికల ఓపెన్ హాకీ సెలెక్షన్లు.



తొలిఅడుగు, హుజురాబాద్, మే 30 : సబ్-జూనియర్ బాలికల విభాగానికి సంబంధించిన ఓపెన్ హాకీ సెలెక్షన్లు జూన్ 1వ తేదీ ఆదివారం ఉదయం 8:00 గంటలకు సికింద్రాబాద్‌లోని ఆర్.ఆర్.సి. రైల్వే గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ తిరునగరి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ సెలెక్షన్లలో పాల్గొనదలచిన బాలికలు తప్పనిసరిగా తమ పేరును మే 31 సాయంత్రం లోపు ఐడి కార్డ్, ఆధార్ కార్డ్, బర్త్ సర్టిఫికెట్ తో సంబంధిత జిల్లా హాకీ అసోసియేషన్ ఇన్‌చార్జి కార్యదర్శి మహమ్మద్ లియాకత్ అలీ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. సెలెక్షన్లకు హాజరయ్యే బాలికలు గుర్తింపు పత్రంగా ఆధార్ కార్డు లేదా సంబంధిత ఐడీ కార్డును వెంట తీసుకురావలసిందిగా వారు తెలిపారు.

# మన ఊరి బడి ని మనమే కాపాడుకోవాలి:

**– తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు ధరమోని గణేష్**



తొలిఅడుగు, కల్వకుర్తి, మే 30 : కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యని పెంచుకొని మన ఊరి బడిని మనమే కాపాడుకుందాం అనే నినాదంతో గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద గ్రామ పెద్దలు, యువకులతో కలిసి పాఠశాల ఉపాధ్యాయులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యను పెంచకపోతే ఇక్కడున్నటువంటి ఉపాధ్యాయులను వేరే ప్రాంతాలకు బదిలీ చేయడంతో పాటు పాఠశాలను కూడా వేరే పాఠశాలకు బదిలీ చేస్తారని గ్రామంలోని తల్లిదండ్రులు వారి పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి. మీ ఊరి పాఠశాల మీరే కాపాడుకోవాలి అనే నినాదంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలను ఉపాధ్యాయ బృందం అభ్యర్థించడం జరిగింది. గ్రామ పెద్దల నుంచి పాఠశాల అభివృద్ధి కొరకు సలహాలు సూచనలు తీసుకోవడంతో పాటు, ఉపాధ్యాయులుగా తమ నుండి ఇంకా మెరుగైన విద్యని నాణ్యమైన విద్యని బోధిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామ పెద్దలకు ఉపాధ్యాయులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, గ్రామ కార్యదర్శి గుత్తి కృష్ణ ,గ్రామ పెద్దలు లక్ష్మయ్య , పోలే శ్రీశైలం, రొడ్డ ప్రభాకర్, అశోక్, కాంపల్లి రాములు, నాని ఉపాధ్యాయులు రామేశ్వరయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వైద్యశాల "భూమిపూజకు" శ్రీకారంచుట్టిన ఎమ్మెల్యే పాయం...!!

**– సుమారు 2.70 కోట్ల అంచనావ్యయంతో అభివృద్ధికి భీజం**
**– ప్రత్యేక అభివృద్ధి మార్క్ చూపిస్తున్న "ప్రజా సేవకుడిగా ఎమ్మెల్యే పాయం"**
**– ఘనస్వాగతం పలికిన స్థానిక కాంగ్రెస్ నాయకులు....**



తొలిఅడుగు, బూర్గంపహాడ్, మే 30 :స్థానిక మండల ప్రజల చిరకాలవాంఛగా కొనియాడబడుతున్న మండల కేంద్రంలోని ప్రజావైద్యశాలనందు సుమారు 2.70 కోట్ల అంచనావ్యయంతో అత్యాధునిక హంగులతో నూతనంగా నిర్మించబోతున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ శంకుస్థాపన భూమి పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి...హాస్పిటల్ పునాది నిర్మాణ పనులకు భగవంతుని సంకల్పంతో శ్రీకారంచుట్టిన నియోజకవర్గ శాసనసభ్యులు...ప్రజాసేవకులు "పాయం వెంకటేశ్వర్లు" ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లాస్థాయి, మండల స్థాయి అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు మండల పార్టీ నాయకులు...కార్యకర్తలు యువజన కాంగ్రెస్ శ్రేణులు, ఎన్ఎస్ యుఐ, ఐఎన్ టీయుసీ ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నాయకులు, వివిధ ప్రభుత్వ విభాగాల సభ్యులు, అభిమానులు, పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



తొలిఅడుగు తెలుగు దిన పత్రిక


# రోడ్లకు మరమ్మత్తులు చేయించాలి





తొలిఅడుగు, బూర్గంపాడు, మే 30 : సారపాక నుండి బూర్గంపాడు పోయే రోడ్డులో ఆర్ అండ్ బి రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి పెద్ద పెద్ద గుంటలు గోతులు పడ్డాయని, సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకొస్తున్నామని, వెంటనే ఆ యొక్క గోతుల్ని పూర్చలని కోరారు, అక్కడ గతంలో ఇటికలతోటి మట్టితో పూడిసిన ప్రయోజనం లేదని అన్నారు, అధికారులు నిర్లక్ష్యం వల్ల ఆర్ అండ్ బి రోడ్డు కంటే వ్యాపారస్తులు హైట్ లేపడం వల్ల రోడ్డు పైన నీళ్లు నిలబడి గోతులు పడుతున్నాయని, ప్రయాణ చేసేవాళ్లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, గోతుల్ని పగులు చూసుకొని నడుస్తున్నారు ప్రయాణికులు కానీ రాత్రులు గోతుల్లో పడి కాలు చేతులో ఇరగొట్టుకున్న సంఘటనలు అనేకమైన ఉన్నాయి, అధికారులు వ్యాపారస్తుల కుమ్మక్కై ఆర్ అండ్ బి రోడ్డుని నాశనం చేస్తున్నారని అన్నారు, కేవలం కావాలని ఆ రకమైన వ్యాపారస్తులు రోడ్డు కంటే హైటు మట్టి బోసి సైడ్ కాలువ లేకుండా చేశారని తెలిపారు, మాకేమి తెలియదులే అన్నట్టుగా ఆర్ఎంబి అధికారులు మాకేమి పట్టనట్టుగా వరిస్తున్నారని అన్నారు, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్ఎంబి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి గోతుల్ని శాస్త్ర పరిష్కారం చేయాలని అన్నారు, డ్రైనేజీ లేకపోవడం చాలా బాధాకరమని అధికారులు డ్రైనేజీ కట్టించాలని స్పందించాలని డిమాండ్ చేశారు.

# ఆర్టీఐ ధరఖస్తూ ను తిరస్కరించిన పంచాయతీ కార్యదర్శి, జిల్లా అధికారి పై కేసు నమోదు హుజురాబాద్ కోర్టు ఆదేశాలు




తొలిఅడుగు, హుజురాబాద్, మే 30 :సమాచార హక్కు చట్టం ( ఆర్టిఐ) ప్రకారం దాఖలైన ధరఖస్తూ పట్టించుకోకపోవడంతో పంచాయతీ కార్యదర్శి, జిల్లా పంచాయతీ అధికారి పై హుజురాబాద్ కోర్టు ఆదేశాలతో కేసు నమోదు అయ్యింది.,ఇల్లంతకుంట మండలానికి చెందిన మల్యాల గ్రామపంచాయతీ నివాసి వేముల తిరుపతి (%o/శీ% కొమురయ్య) 2023 మే 18న గ్రామపంచాయతీ కార్యాలయానికి పోస్ట్ ఆఫీస్ ద్వారా రిజిస్టర్ పోస్టు చేసితే పంచాయతీ కార్యదర్శి పోస్టును తిరస్కరించడంతో, అది తిరిగి తిరుపతికి వచ్చిన వెంటనే అ రిజిస్టర్ పోస్ట్ చూడగా రిజిస్టర్ పోస్ట్ పై పంచాయతీ కార్యదర్శి"రిఫ్యూజ్" రాసి ఉండడము చూసి అ తరువాత ఈ విషయాన్ని 2023 జూన్ 5న జిల్లా పంచాయతీ అధికారి వద్ద ఫిర్యాదు చేసినా, ఎలాంటి చర్యలు తీసుకోలేదని తిరుపతి ఆవేదన వ్యక్తం చేశాడు. తదనంతరం న్యాయవాది ఆడెపు లింగమూర్తిని సంప్రదించి, హుజురాబాద్ రెండవ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ కంప్లైంట్ దాఖలు చేశారు. కేసు వాదనలు పరిశీలించిన కోర్టు, అప్పటి పంచాయతీ కార్యదర్శి మట్ల రాజేష్ (ఏ 1), జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య (ఏ 2)పై కేసు నమోదు చేయాలని ఇల్లంతకుంట పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. అనుగుణంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నం. 67/2025గా కేసు నమోదు చేశారు.ఈ విషయాన్ని న్యాయవాది ఆడెపు లింగమూర్తి మీడియాకు వెల్లడించారు.

# దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్బంగా అల్పాహారం పంచిన యూత్ కాంగ్రెస్ నాయకుల



తొలిఅడుగు, హుజురాబాద్, మే 30 :ఈరోజు జమ్మికుంట పట్టణ కేంద్రంలో వీణవంక రోడ్డు వైపు న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశానుసరం యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జద్ మొహమ్మద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు ఇండస్ట్రియల్ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు 56 వ జన్మదిన వేడుకలు అల్పాహారం పంచి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూడెపు సారంగపని, జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మోలుగురు సదయ్య, కౌన్సిలర్ శ్రీపతి నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సలీం మహమ్మద్ , ముద్దమల్ల రవి , జమ్మికుంట మండల మాజీ ఉపాధ్యక్షులు పొన్నగంటి రవీందర్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మరియు %ూ% సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మానుపాటి సూర్య , %×చీఖజ% కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంబాల శ్రీనివాస్, బుర్ర కుమార్, యాట్ల అశోక్ , తిరుపతి శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్య నవీన్, యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ సన్నీ, మైస సురేష్, పాతకాల ప్రవీణ్ లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తెలంగాణ పేద ప్రజానీకానికి రానున్న రోజుల్లో అనేక అభివృద్ధి ఫలాలు అందించి తెలంగాణ భవిత నీ మార్చే విధానం కోరుకుంటూ వారికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సన్నీ, రోమల రాజకుమార్, పాతకాల రమేష్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు యూత్ కాంగ్రెస్ రాచపల్లి సాగర్, జావేద్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి వెంకటేష్,సూర్య రెడ్డి, సమ్మయ్య మొలుగూరి, రమేష్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# స్నానం చేసిన వెంటనే నీరసంగా అనిపిస్తుందా?



తొలిఅడుగు, స్నానం చేసిన తర్వాత కొందరికి అలసటగా అనిపిస్తుంది. ఇది కూడా అనారోగ్యానికి సంబంధించి శరీరం ఇచ్చే సంకేతాలలో ఒకటి. చాలా మందికి ఈ రకమైన సమస్య ఉండవచ్చు. మరి స్నానం చేసిన తర్వాత అలసిపోయినట్లు అనిపిస్తే దానికి కారణం ఏమిటి? శరీర రోగ నిరూపణ ఎలా ఉంటుంది? సాధారణంగా కొన్ని ముందస్తు అనారోగ్య సంకేతాలను మన శరీరం ఎల్లప్పుడూ మనల్ని అలర్ట్ చేస్తూ ఉంటుంది. వాటిని అర్థం చేసుకుని సకాలంలో స్పందిస్తే పెద్ద ప్రమాదాల నుంచి బయటపడొచ్చు. కానీ మనం ఆ సంకేతాలను ఎంత బాగా అర్థం చేసుకున్నామో లేదా వాటికి ఎలాంటి పరిష్కారాలను కనుగొంటామో అనేది కూడా చాలా ముఖ్యం. కాబట్టి శరీరం మనకు ఇచ్చే కొన్ని సంకేతాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించకూడదు. ముఖ్యంగా స్నానం చేసిన తర్వాత కొందరికి అలసటగా అనిపిస్తుంది. ఇది కూడా అనారోగ్యానికి సంబంధించి శరీరం ఇచ్చే సంకేతాలలో ఒకటి. చాలా మందికి ఈ రకమైన సమస్య ఉండవచ్చు. మరి స్నానం చేసిన తర్వాత అలసిపోయినట్లు అనిపిస్తే దానికి కారణం ఏమిటి? శరీర రోగ నిరూపణ ఎలా ఉంటుంది? కొంతమంది అలసిపోయినప్పుడు స్నానం చేస్తారు. దీనివల్ల శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది. కానీ కొంతమందికి స్నానం చేసిన తర్వాత అలసిపోయినట్లు అనిపిస్తుంది. కాబట్టి ఇలా జరగడానికి కారణం జరగడం సాధారణం కాదు. దీనికి ఓ ప్రత్యేక కారణం ఉంది. ఇది కూడా శరీరం మీకు ఇస్తున్న ఓ హెచ్చరిక. కానీ ఇలా పదేపదే జరిగితే భయపడాల్సిన అవసరం లేదు. బదులుగా కొన్ని సాధారణ పద్ధతులను అవలంబించడం ద్వారా ఈ రకమైన సమస్యను నివారించవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. చాలా మందికి స్నానం చేసిన వెంటనే అలసిపోయినట్లు నీరసించి పోతుంటారు. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. కాబట్టి ఈ సమస్య మీకూ ఉంటే స్నానం చేసే ముందు ఒక గ్లాసు నీరు త్రాగడం అలవాటు చేసుకోవాలి. ఇది రక్తపోటును సాధారణంగా ఉంచడానికి సహాయపడుతుంది. అలాగే చాలా వేడి లేదా చాలా చల్లటి నీటిలో స్నానం చేయకూడదు. ఇలా చేయడం వల్ల కూడా స్నానం చేసిన తర్వాత అలసటను నివారించవచ్చు.

# దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్బంగా జమ్మికుంట శివాలయంలో అన్నదానం






తొలిఅడుగు, హుజురాబాద్, మే 30 : జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని శివాలయం బొమ్మలగుడిలో పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది .. అదే విధంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుంకరి రమేష్ తో పాటు టిపిసిసి కార్యదర్శి సాయిని రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలిగురి సదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, పతకాల అనిల్, బుర్ర కుమార్ గౌడ్, మంద అశోక్,పోతుల శ్రీనివాస్,%×చీఖజ% మాజీ నాయకులు లింగారావు, పిట్టల రమేష్, సలీం, పంజాల అజయ్, మండల నాయకులు దొగ్గల భాస్కర్, తిరుపతి శ్రీనివాస్, మ్యకమల్ల అశోక్, ఎస్సీ సెల్ నాయకులు ప్రభుదాస్,అల్లం చంద్రయ్య, శ్రీపతి నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు..

# అభిమానులకు ఒక రోజు సెలవు ఇవ్వాలి!

తొలిఅడుగు, అభిమాని శివానంద్ మల్లన్నవర్, =జదీ ఐపీఎల్ 2025 ఫైనల్ గెలిస్తే కర్ణాటకలో ఒక రోజు సెలవు ప్రకటించాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు లేఖ రాశాడు. ఈ విజయం 18 ఏళ్ల కల నెరవేర్చడం అని, ఆ రోజును "=జదీ అభిమానుల పండుగ"గా జరుపుకోవాలని కోరాడు. ఐపీఎల్ 2025లో భాగంగా గురువారం జరిగిన తొలి క్వాలిఫైయర్‌లో పంజాబ్‌ను ఓడించిన ఆర్సీబీ భారీ విజయంతో ఫైనల్లోకి ప్రవేశించింది. 18 ఏళ్లుగా ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులు, కప్ గెలవాలనే తమ కలను చేరుకోవడానికి ఇంకా ఒక అడుగు మాత్రమే మిగిలి ఉంది. ఈ క్రమంలోనే ఓ ఆర్సీబీ అభిమాని ఏకంగా కర్ణాటక ముఖ్యమంత్రికి ఒక లేఖ రాశాడు. ఒక వేళ ఫైనల్లో ఆర్సీబీ గెలిస్తే.. జూన్ 4న 'ఆర్సీబీ అభిమానుల పండుగ'గా ప్రకటించి, ఒక రోజు సెలవు మంజూరు చేయాలని అభ్యర్థిస్తూ సీఎం సిద్ధరామయ్యకు లేఖ రాశాడు. బెల్గాం జిల్లాలోని గోకాక్‌కు చెందిన శివానంద్ మల్లన్నవర్ అనే యువకుడు ఆర్సీబీ అభిమాని. ఆర్సీబీ అంటే అతనికి పిచ్చి అభిమానం. అయితే ఈ సీజన్‌లో ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకొని.. హాట్ ఫేవరేట్‌లా కనిపిస్తున్న తరుణంలో ఆర్సీబీ ఫైనల్ గెలిస్తే.. సెలబ్రేట్ చేసుకోవడానికి ఒక రోజు సెలవు ఇవ్వాలని కోరాడు. అన్ని జిల్లాల్లో వేడుకలకు ఏర్పాట్లు చేయాలని అభ్యర్థిస్తూ వారు ముఖ్యమంత్రికి లేఖ రాయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రస్తుతం ఆ లేఖ సోషల్





మీడియాలో వైరల్ అవుతోంది. ఆర్సీబీ ఐపిఎల్ కప్ గెలిస్తే, ప్రభుత్వం ఆ రోజును 'కర్ణాటక రాష్ట్ర ఆర్‌సిబి అభిమానుల పండుగ'గా అధికారికంగా ప్రకటించి, ప్రతి సంవత్సరం సెలవు ఇవ్వాలి. =జదీ అభిమానుల చిరకాల స్వప్నం నెరవేరబోతున్నందున, ప్రతి జిల్లాలో కర్ణాటక రాజ్యోత్సవాన్ని జరుపుకునే విధంగానే =జదీఅభిమానుల పండుగను జరుపుకోవడానికి కర్ణాటక ప్రభుత్వం వీలు కల్పించాలని మేం అభ్యర్థిస్తున్నాం.

# ఆ టీమ్ ఫైనల్‌కి వస్తే.. కప్పు కష్టమే..!

తొలిఅడుగు, ఆర్సీబీ ఐపీఎల్ 2025 ఫైనల్‌కు చేరుకుంది. అయితే, అశ్విన్ ముంబై ఇండియన్స్ ఫైనల్‌లో ఆర్సీబీని ఓడించే అవకాశం ఎక్కువగా ఉందని పేర్కొన్నాడు. ఆర్సీబీ ట్రోఫీ గెలవాలంటే ముంబై ఇండియన్స్ ఫైనల్‌కు చేరకుండా ఉండటం ముఖ్యం రవిచంద్రన్ అశ్విన్ అతను అభిప్రాయ పడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్సీబీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. తొలి కప్పు కొట్టాలనే కలకు కోహ్లీ అండ్ కో ఒక్క అడుగు దూరంలో నిలిచింది. అయితే.. ఆర్సీబీతో ఫైనల్‌లో పోటీ పడే జట్టు ఏదో తెలియాలంటే మరో రెండు మ్యాచ్‌ల వరకు ఆగాల్సిందే. ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య ఎలిమినేటర్‌లో జరిగే మ్యాచ్‌లో గెలిచిన జట్టు.. క్వాలిఫైయర్ 2లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. అందులో గెలిచిన టీమ్ ఫైనల్ ఆడనుంది. అయితే అశ్విన్ ప్రకారం.. ముంబై ఇండియన్స్ ఫైనల్‌కు వస్తే మాత్రం ఆర్సీబీకి కప్పు కష్టమే అంటూ షాకింగ్ కామెంట్ చేశాడు. అలా ఎందుకు అన్నాడో ఇప్పుడు తెలుసుకుందాం.. గురువారం ముల్లన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించి ఆర్సీబీ నాలుగో సారి ఫైనల్‌కు చేరుకుంది. అయితే.. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ మాత్రమే ఫైనల్‌లో ఆర్సీబీని ఓడించగలదని భావిస్తున్నట్లు అశ్విన్ పేర్కొన్నాడు. ఈ సీజన్‌లో లీగ్ దశలో ఆర్సీబీ, ముంబై ఇండియన్స్ ఒక్కసారి మాత్రమే తలపడ్డాయని, వాంఖడే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ గెలిచింది. ఆర్సీబీ ఐపీఎల్ ట్రోఫీ గెలవాలంటే, గుజరాత్ టైటాన్స్ ముంబై ఇండియన్స్‌పై గెలవాలి. ఎంఐ ఫైనల్‌కు రాకుండా వారిని ఆపాలి అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్ 'ఆష్ కి బాత్'లో పంజాబ్ కింగ్స్, ఆర్సీబీ మధ్య జరిగిన క్వాలిఫయర్ 1ని విశ్లేషిస్తూ పేర్కొన్నాడు. ఫైనల్‌లో ఆర్సీబీని ఓడించగల టీమ్ ఒక్క ముంబై మాత్రమే, ప్రస్తుతం ఆర్సీబీ హాఫ్



ఫేవరేట్‌గా కనిపిస్తున్నా.. క్రికెట్‌లో ఏదైనా జరగవచ్చు. ఒక ఆర్సీబీ ట్రోఫీ గెలవాలంటే.. ఫైనల్లో గుజరాత్ టైటాన్స్‌తో తలపడాలని కోరకుంటానంటూ అశ్విన్ తన మనసులో మాట బయటపెట్టాడు.

# 'కోహ్లీ నీ స్థాయికి ఇది తగదు'..



తొలిఅడుగు, ఐపిఎల్ 18వ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఫైనల్స్‌కు చేరింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన క్వాలిఫయర్‌లో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో ఆర్‌సిబి అభిమానులు పండగ చేసుకుంటున్నారు. అయితే ఈ మ్యాచ్‌లో కోహ్లీ ఓ యువ క్రికెటర్‌తో స్లెడ్జింగ్ చేయడంతో అతనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్, ఆర్‌సిబి బౌలర్ల ధాటికి కుప్పకూలిపోయింది. జట్టు బలహీనంగా ఉన్న క్రమంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా సర్ఫరాజ్ ఖాన్ తమ్ముడు ముషీర్ ఖాన్‌ను బరిలోకి దింపారు. అయితే ఆ సమయంలో స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేస్తున్న కోహ్లీ అతనితో స్లెడ్జింగ్ చేశాడు. 'యే తో పానీ పిలాతా హే (ఇతడు నీళ్లు అందిస్తాడు)' అని అన్నాడు. కొన్ని ఓవర్లకు ముందే ముషీర్ ఖాన్ ఆటగాళ్లకు నీళ్లు అందించాడు. దీంతో కోహ్లీ అలా అన్నాడు. అయితే స్టార్ క్రికెటర్ అయిన కోహ్లీ ఓ యువ ఆటగాడిని ప్రోత్సహించాలి కానీ.. ఇలా కించపరడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. కోహ్లీ స్థాయికి ఇది తగదు అని కామెంట్లు చేస్తున్నారు. అయితే కోహ్లీ ఫ్యాన్స్ మాత్రం అతడిని సమర్థించే ప్రయత్నం చేస్తున్నారు. ముషీర్ ఖాన్‌కు కోహ్లీ ఆరాధ్య క్రికెటర్ అని.. సీజన్ ఆరంభంలో కోహ్లీ తన బ్యాట్‌ని ముషీర్‌కి బహుమతిగా ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఒక అన్నలా తమ్ముడిలాంటి ముషీర్‌ను ఆటపట్టించాడని కామెంట్స్ చేస్తున్నారు.

# ఈ ఆరుగురి మధ్యే అసలైన పోరు..



తొలిఅడుగు, ఈరోజు ముల్లాన్‌పూర్ వేదికగా గుజరాత్ టైటాన్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ మధ్య జరగనున్న ఈ మ్యాచ్ చావో రేవోగా మారింది. ఓడిన జట్టు టోర్నమెంట్ నుంచి నిష్క్రమిస్తుంది. గెలిచిన జట్టు క్వాలిఫైయర్ 2లో పంజాబ్ కింగ్స్‌తో తలపడుతుంది. ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్ కీలక దశకు చేరుకున్నాయి. క్వాలిఫైయర్ 1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లగా, ఇప్పుడు అందరి దృష్టి ఎలిమినేటర్ మ్యాచ్‌పై ఉంది. ఈరోజు ముల్లాన్‌పూర్ వేదికగా గుజరాత్ టైటాన్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ మధ్య జరగనున్న ఈ మ్యాచ్ చావో రేవోగా మారింది. ఓడిన జట్టు టోర్నమెంట్ నుంచి నిష్క్రమిస్తుంది. గెలిచిన జట్టు క్వాలిఫైయర్ 2లో పంజాబ్ కింగ్స్‌తో తలపడుతుంది. ఈ హై-స్టేక్స్ మ్యాచ్‌లో ఇరు జట్ల స్టార్ ఆటగాళ్ల మధ్య జరిగే వ్యక్తిగత పోరాటాలు మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేయగలవు. 1. శుభ్‌మన్ గిల్: దీపక్ చాహర్ గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఆరెంజ్ క్యాప్ రేసులో ముందున్న బ్యాటర్లలో అతను ఒకడు. అయితే, ముంబై ఇండియన్స్ పేసర్ దీపక్ చాహర్‌తో అతని పోరు ఆసక్తికరంగా ఉండనుంది. గతంలో చాహర్, గిల్‌ను టీ20 క్రికెట్‌లో నాలుగు సార్లు ఔట్ చేశాడు. అయినప్పటికీ, గిల్ చాహర్ బౌలింగ్‌లో 101 పరుగులు (72 బంతుల్లో) సాధించాడు. ఇది అతని దూకుడును ప్రదర్శిస్తుంది. పవర్‌ప్లేలో ఈ ఇద్దరు ఆటగాళ్ల మధ్య జరిగే పోరు మ్యాచ్‌కు టోన్‌ను సెట్ చేయగలదు. గిల్ తన దూకుడుతో పరుగులు రాబట్టి, చాహర్‌ను ఒత్తిడిలోకి నెట్టాలని చూస్తుండగా, అదే సమయంలో చాహర్ గిల్ వికెట్ తీసి ముంబైకి శుభారంభం ఇవ్వాలని ప్రయత్నిస్తాడు.

2. సూర్యకుమార్ యాదవ్: ముంబై ఇండియన్స్ మిడిల్ ఆర్డర్‌కు సూర్యకుమార్ యాదవ్ వెన్నెముకగా మారాడు. అతను ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. పరుగుల వరద పారిస్తున్నాడు. అయితే, గుజరాత్ టైటాన్స్ స్పిన్ మాంత్రికుడు రషీద్ ఖాన్‌తో అతని పోరాటం మ్యాచ్‌కు ప్రధాన ఆకర్షణగా మారింది. రషీద్ ఈ సీజన్‌లో అంత గొప్ప ఫామ్‌లో లేనప్పటికీ, అతను తనదైన రోజున ఎలాంటి బ్యాటర్‌నైనా ఇబ్బంది పెట్టగలడు. రషీద్ బౌలింగ్‌లో సూర్యకుమార్ యాదవ్ గతంలో 117 పరుగులు (77 బంతుల్లో) చేశాడు. రషీద్ సూర్యను ఇప్పటివరకు ఔట్ చేయలేకపోయాడు. సూర్యకుమార్ అసాధారణ షాట్ మేకింగ్ సామర్థ్యం, రషీద్ ఖాన్ వైవిధ్యమైన స్పిన్ డెలివరీలకు మధ్య జరిగే ఈ పోరు మ్యాచ్ గమనాన్ని మార్చగలదు.

3. రోహిత్ శర్మ : ముంబై ఇండియన్స్ ఓపెనర్ రోహిత్ శర్మ, గుజరాత్ టైటాన్స్ పేస్ అటాక్‌కు నాయకత్వం వహించే మహ్మద్ సిరాజ్ మధ్య జరిగే పోరు కూడా చూడదగ్గది. రోహిత్ శర్మ పవర్‌ప్లేలో దూకుడుగా ఆడటానికి పేరుగాంచిన సంగతి తెలిసిందే. సిరాజ్ కొత్త బంతితో వికెట్లు తీయడంలో దిట్ట. గత ఐపీఎల్ మ్యాచ్‌లలో రోహిత్, సిరాజ్ బౌలింగ్‌లో 86 పరుగులు (140.98 స్ట్రైక్ రేట్‌తో) సాధించాడు. అయితే, ఈ సీజన్‌లో చివరి పోరులో సిరాజ్ రోహిత్‌ను ఔట్ చేయగలిగాడు. 30 డాట్ బాల్స్ కూడా వేశాడు. ఈ మ్యాచ్‌లో ఎవరు పైచేయి సాధిస్తారనేది ముంబై ఇన్నింగ్స్ ప్రారంభానికి చాలా కీలకం. ఈ ఆరుగురు ఆటగాళ్ల పోరాటాలే కాకుండా, ఇరు జట్లలోని ఇతర కీలక ఆటగాళ్లు కూడా తమవంతు కృషి చేయడానికి సిద్ధంగా ఉంటారు. ఈ డూ-ఆర్-డై మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ మధ్య హోరాహోరీ పోరు ఖాయం. ఎవరు క్వాలిఫైయర్ 2కు అర్హత సాధిస్తారో చూడాలి..

# సినర్, గాఫ్ ముందుకు..మూడో రౌండ్‌లో జ్వరేవ్, పెగులా

తొలిఅడుగు, ప్రతిష్ఠాత్మకమైన ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్ పురుష సింగిల్స్‌లో టాప్ సీడ్ జన్నిక్ సినర్ (ఇటలీ), మూడో సీడ్ అలెగ్జాండర్ జ్వరేవ్ (జర్మనీ) మూడో రౌండ్‌కు చేరుకున్నారు. మహిళల సింగిల్స్‌లో రెండో సీడ్ కొకా గాఫ్ (అమెరికా), మూడో సీడ్ జెస్సికా పెగులా (అమెరికా) రెండో రౌండ్‌లో విజయం సాధించారు. ఇక పురుషుల సింగిల్స్‌లో 9వ సీడ్ డి మినార్ (ఆస్ట్రేలియా) రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. అగ్రశ్రేణి ఆటగాడు సినర్ రెండో రౌండ్‌లో అలవోక విజయం సాధించాడు. రిచర్డ్ గాస్కెట్ (ఫ్రాన్స్)తో జరిగిన పోరులో సినర్ 63, 60, 64తో జయకేతనం ఎగుర వేశాడు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన సినర్ వరుసగా మూడు సెట్లు గెలిచి మ్యాచ్‌ను చేసుకున్నాడు. మరో పోటీలో 17వ సీడ్ ఆంద్రీ రుబ్లేవ్ (రష్యా) జయభేరి మోగించాడు. ఆస్ట్రేలియా ఆటగాడు ఆడమ్ వాల్టన్‌తో జరిగిన రెండో రౌండ్‌లో రుబ్లేవ్ 76, 61, 76తో విజయాన్ని అందుకున్నాడు. జ్వరేవ్ కూడా మూడో రౌండ్‌కు చేరుకున్నాడు. నెదర్లాండ్స్ ఆటగాడు జాస్పర్‌తో జరిగిన పోరులో జ్వరేవ్ 36, 61, 62, 63తో విజయం సాధించాడు. మహిళల సింగిల్స్‌లో కొకొ గాఫ్ అలవోక విజయంతో మూడో రౌండ్‌కు చేరుకుంది. రెండో రౌండ్‌లో గాఫ్ 62, 64తో చెక్ రిపబ్లిక్‌కు చెందిన టెరెజా వలెన్‌టొవాను ఓడించింది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన గాఫ్ వరుసగా రెండు సెట్లు గెలిచి ముందంజ వేసింది. మరో పోటీలో పెగులా 63, 76తో అమెరికాకే చెందిన అన్ లీను ఓడించింది. తొలి సెట్‌లో సునాయాసంగా గెలిచిన పెగులాకు రెండో సెట్‌లో కాస్త పోటీ ఎదురైంది. అయితే టైబ్రేక్‌లో సెట్‌ను గెలుచుకున్న పెగులా మూడో రౌండ్‌కు చేరుకుంది. ఆరో సీడ్ అండ్రివా కూడా మూడో రౌండ్‌లో ప్రవేశించింది. రెండో రౌండ్‌లో అండ్రివా 63, 64తో అమెరికా క్రీడాకారిణి క్రుగర్‌ను ఓడించింది.